TELANGANA CAPITAL

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

www.telanganacapitalnews.com

హైదరాబాద్ | సంపుటి : 1 సంచిక: 48 | గురువారం, మే 30, 2024 | కంప్లిమెంటరీ కాపీ | పేజీలు : 4

### రాజ్‌కోట్ ప్రమాదంపై విచారణకు

## గ్రీన్ సిగ్నల్..!




**న్యూఢిల్లీ,మే,29:**
27మంది మరణాలకు కారణమైన రాజ్‌కోట్ గేమింగ్ జోన్ ప్రమాదానికి సంబంధించి దర్యాప్తు చేస్తున్న సిట్ బృందం బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసింది. గుజరాత్ హెూంశాఖ సహాయమంత్రి హర్ష్ సంఘవి గాంధీ నగర్ సిట్ సభ్యులతో సమావేశమై దర్యాప్తుపురోగతిపై సమీక్ష నిర్వహించారు. అనంతరం సిట్‌బృందం మీడియాతో మాట్లాడారు. దర్యాప్తు కోసం అవసరమైతే సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను కూడా ప్రశ్నించేందుకు అనుమతి లభించిందని సిట్ చీఫ్ సుభాష్ తివేదీ చెప్పారు. ఈ కేసుకు సంబంధించి బాధితులందరి డీఎన్ఏ నమూనాలను వారి బంధువులతో సరిపోల్చి చూశామని రాజ్‌కోట్ కలెక్టర్ తెలిపారు. రాజ్‌కోట్ మున్సిపల్ కార్పొరేషన్, అగ్నిమాపక శాఖ, పోలీసు,పవర్ యుటిలిటీ సంస్థలతో సంబంధం ఉన్న అధికారుల పాత్రలపై దర్యాప్తు చేయాలని, వారు దోషులుగా తేలితే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు వచ్చాయని తివేది చెప్పారు.

### రాష్ట్ర కొత్త లోగో రూపకల్పనపై...

## రేవంత్ సమీక్ష...



**హైదరాబాద్,మే,29**
కళాకారుడు రుద్ర రాజేశం రూపొందించిన తెలంగాణ రాష్ట్ర నూతన చిహ్నం నమూనాపై బుధవారం సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం ఉన్న రాచరిక గుర్తులను చెరిపేస్తూ.. ప్రజాస్వామ్యం, ఉద్యమ స్ఫూర్తిని ప్రతిబింబించేలా కొత్త లోగోను తయారు చేసే దిశగా కసరత్తు చేస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. అందుకోసం 12 నమూనాలు తయారు చేయించారు. ఈ విషయమై ఇటీవల సీపీఐ, సీపీఎం నేతలతో పాటు ఉద్యమకారులు, పార్టీ నేతలు, కొందరు అధికారులతోనూ సీఎం చర్చించారు. ప్రస్తుత చిహ్నంలోని కాకతీయ కళా తోరణాన్ని తొలగించాలని భావిస్తున్నట్లు సమాచారం. అయితేఅంతర్జాతీయంగా గుర్తింపు ఉన్నచార్మినార్,మూడు సింహాలు,జాతీయ జెండాలోనిమూడు రంగులను కొనసాగిస్తూనే.. పోరాటం,త్యాగాలను ప్రతిబింబించేలా మరోగుర్తుపెట్టాలని కొన్ని రోజులుగా పలువురు సూచించారు.

### రామభక్తులు.. విపక్ష రావణుల నడుమే

## ఈ ఎన్నికల పోరు

### కేంద్ర హెూం మంత్రి అమిత్ షా



**న్యూఢిల్లీ,మే,29:**
ఈ లోక్‌సభ ఎన్నికలు అయోధ్య రామభక్తులకు, వారిపై తూటాలకు దింపిన వారికి మధ్య పోటీగా మారాయని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రచారదశల్లో అత్యంత జాగ్రత్తగా మాట్లాడాలని ఎన్నికల సంఘం హెచ్చరికలు వెలువరించిన తరువాత హెూం మంత్రి ఉత్తరప్రదేశ్‌లో బుధవారం నాటి ఎన్నికల సభలలో ఘాటుగా మాట్లాడారు. ఇవి మామూలు ఎన్నికలు కావని, అయోధ్యలో రామాలయనిర్మాణానికి పాటుపడ్డ వారు ఒక వైపు, వారిపై కాల్పులకు ప్రేరేపించిన వారొక్కరు బరిలో నిలిచారని చెప్పారు. డియోరియాలో బిజెపి అభ్యర్థి శశాంత్ మణి త్రిపాఠీ విజయానికి అమిత్ షా బిజెపి తరపున ప్రచారం సాగించారు. విపక్షాలు అయోధ్యలో రామాలయ నిర్మాణానికి 70 ఏండ్ల పాటు అడ్డుగా మారారని తెలిపారు. ప్రధాని మోడీ ప్రమేయంతోనే అయోధ్యలో రామాలయం ఉనికిలోకి వచ్చిందన్నారు. 1990లో ములాయం సింగ్ యాదవ్ సిఎంగా ఉన్నప్పుడు కరసేవకులపై కాల్పుల విషయాన్ని ఎన్నికల ప్రచారంలో ప్రస్తావించిన అమిత్ షా సమాజ్ వాదిపార్టీ ప్రమాదకరమైనదని తెలిపారు. కాంగ్రెస్‌కు,సమాజ్‌వాది పార్టీ నేతలకు వారిపై వారికే నమ్మకం లేదని,ఎన్నికలలో ఓటమి పాలయినప్పుడల్లా వారు ఇవిఎంలపై నిందలు మోపడం జరుగుతుందని విమర్శించారు. ఇప్పుడు జూన్ 4వ తేదీన కూడా ఇదే జరుగుందన్నారు.

### బెంగాల్‌లో కమలం

## ప్రభం'జనం': మోదీ

### బెంగాల్లో బిజెపి అనూహ్యస్పందన లభిస్తోంది
### మళ్లీ కేంద్రంలో మోడీ ప్రభుత్వమే వస్తోంది
### చివరి ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ వెల్లడి



**కోల్‌కతా,మే,29:**
పశ్చిమబెంగాల్ వ్యాప్తంగా ఈసారి కనీవినీ ఎరుగనంతగా బీజేపీకి ప్రజల మద్దతు కనిపిస్తోందని, ప్రజల ఆదరణ అనూహ్యంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని మధురాపూర్ బుధవా రంనాడు జరిగిన భారీ బహిరంగ సభలో ప్ర ధాని మాట్లాడుతూ,కోల్‌కతాలో జరిపిన రో డ్‌షోలో ప్రజలు చూపిన ఆదరణ ఎన్నటికీ మరిచిపోనని చెప్పారు. "మరోసారి మోదీ సర్కార్ వస్తుంది" అనే స్పష్టమైన సందేశాన్ని ప్రజలు ఇచ్చారని అన్నారు. "2024 ఎన్నికల్లో కోల్‌కతాలో మీతో పాల్గొంటున్న చివరి సమా వేశం ఇది. ఇక్కడినుంచి ఒడిశా,పంజాబ్‌వెళ్తున్నాను. గురువారం సాయంత్రంతో ప్రచారం ముగుస్తుంది. ఇవాళ మీ నుంచి వచ్చిన స్పందన చూస్తుంటే మీ ఆశీస్సులు నావెంటే ఉన్నాయని బలంగా నమ్ముతున్నాను" అని ప్రజలను ఉద్దేశించి మోదీ అన్నారు.
'వికసిత్ భారత్' దిశగా ఇండియా పయనం సాగిస్తోందని, అందుకోసం వికసిత్ బెంగాల్ చాలా కీలకమని చెప్పారు. ఇది సాధ్యం కావాలంటే ఇదే విజన్ ఉన్న ఎంపీలను గెలిపించుకోవాలని,తద్వారా తమకు ఆశీస్సులు అందించాలని ప్రధాని కోరారు. బుజ్జగింపు రాజకీయాల కోసం తృణమూల్ కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగంపై దాడి చేస్తోందని ప్రధాని మండిపడ్డారు. ఓబీసీల హక్కులను ఊడలాక్కుని ముస్లింలకు రిజర్వేషన్ కల్పించాలనుకుంటోందనన్నారు. ఓబీసీ సర్టిఫికెట్లను కోల్‌కతా కోర్టు రద్దు చేసిందని, జూన్ 1న వికసిత్ బెంగాల్‌కు ప్రజలఓట్లే కీలకమని చెప్పారు.
అవకాశాలను చొరబాటుదారుల పరం కాన్నాయని మోదీ హెచ్చరించారు.
సీఏఏను టీఎంసీఎందుకు టీఎంసీ వ్యతిరేకిస్తోందనిప్రశ్నించారు. చొరబాటు దారులకు ఇక్కడసుస్థిరస్థానంకల్పించాలనే ఆలోచనే ఇందుకు కారణమని మోదీ వివరించారు.

## భాజపా 200 మార్కును దాటదు : ఖర్గే



**న్యూఢిల్లీ,మే,29:**
ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో 400కు పైగా సీట్లు గెలుస్తామంటూ భాజపా చెబుతున్న మాటలు వట్టి ప్రగల్భాలేనని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎద్దేవా చేశారు. వాస్తవానికి ఆ పార్టీ 200 స్థానాల మార్కును కూడా దాటదని పేర్కొన్నారు. పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. "ఈ ఎన్నికల్లో భాజపా సీట్లు తగ్గుతున్నాయి. మా స్థానాలు పెరుగుతున్నాయి. 400కుపైగా నియోజకవర్గాలను గెల్చుకుంటామని కమలదళం చెబుతున్న మాటల్లో అర్థం లేదు. ఆ పార్టీ తమిళనాడు, కేరళ, తెలంగాణల్లో మనుగడలోనే లేదు. కర్ణాటకలో బలంగా లేదు. మహారాష్ట్రలో బలహీనంగా ఉంది. పశ్చిమ బెంగాల్, ఒడిశాల్లో గట్టి పోటీ ఉంది. ఇంకెక్కడి నుంచి భాజపాకు 400కుపైగా సీట్లు వస్తాయి" అని ప్రశ్నించారు. ఈఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయాక ఖర్గే తన 'ఉద్యోగం' కోల్పోతారంటూ కేంద్ర హెూంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యను ఖర్గే తిప్పికొట్టారు. ప్రజలకు సేవ చేయడానికే తప్ప.. 'ఉద్యోగం' చేయడానికి తాను రాజకీయాల్లోకి రాలేదని పేర్కొన్నారు. పదేళ్ల పాలనలో చెప్పుకోదగ్గ అభివృద్ధి పనులేవీ ప్రధాని మోదీ చేయలేదని ఖర్గే విమర్శించారు.



## కవితకు షాక్..

### ఈడీ అనుబంధ ఛార్జిషీట్‌ను
### పరిగణలోకి తీసుకున్న రౌస్ అవెన్యూ కోర్టు

**న్యూఢిల్లీ,మే,29:** ఎక్సైజ్ పాలసీ మనీలాండరింగ్ కేసుకు సంబంధించి బీఆర్ఎస్ నాయకురాలు కె కవిత తదితరులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) దాఖలు చేసిన ఛార్జిషీట్‌పై రౌస్ అవెన్యూ కోర్టు బుధవారం విచారణ చేపట్టింది. దీంతో ఎమ్మెల్సీ కవితను మరో ఎదురుదెబ్బ తప్పలేదు. అంతేకాకుండా జూన్ 3న ఛార్జిషీట్‌లో పేర్కొన్న నిందితులందరూ కోర్టు ఎదుట హాజరు కావాలని ఈడీ, సీబీఐ కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి కావేరీ బవేజా సమన్లు జారీ చేస్తూ ఆదేశాలిచ్చారు. దీంతో కోర్టు నిర్దేశించిన రోజున కవితను జైలు అధికారులు కోర్టులో ప్రవేశపెట్టనున్నారు. కవితతో పాటు చరణ్ ప్రీత్, దమోదర్ శర్మ, ప్రిన్స్ కుమార్, అరవింద్ సింగ్‌ను నిందితులుగా ఈడీ పేర్కొంది. తమ వద్ద విచారణకు తగిన సాక్ష్యాలు ఉన్నాయని ఈడీ చేసిన వాదనను కోర్టు పరిగణలోకి తీసుకుంది. అనంతరం ఉత్తర్వులను రిజర్వ్ చేశారు. ఇక , కవిత బెయిల్ పిటిషన్‌లపై ఢిల్లీ హైకోర్టు మంగళవారం పూర్తయిన వాదనలకు సంబంధించి జస్టిస్ స్వర్ణకాంత శర్మ తీర్పును రిజర్వ్ చేశారు. ఈ నేపథ్యంలో రౌస్ అవెన్యూ కోర్టు ఈడీ దాఖలు చేసిన అనుబంధ ఛార్జిషీట్‌ను పరిగణలోకి తీసుకుని విచారణకు పిలవడం గమనార్హం.

### కేరళను తాకనున్న నైరుతి రుతుపవనాలు



**న్యూఢిల్లీ,మే,29:**
భారత వాతావరణ శాఖ బుధవారం కీలక ప్రకటన విడుదల చేసింది. రానున్న 24 గంటల్లో(మే 30న) నైరుతి రుతుపవనాలు కేరళ రాష్ట్రాన్ని తాకనున్నాయని వెల్లడించింది. నైరుతి రుతుపవనాలు దక్షిణ అరేబియా సముద్రం,మాల్దీవుల ప్రాంతంలోకి ప్రవేశించాయి. వివిధ వాతావరణ పరిస్థితుల ఆధారంగా నైరుతి రుతుపవనాల ప్రవేశంపై ఈ ప్రకటన చేస్తున్నట్టు ఐఎండీ పేర్కొంది. ఇప్పటికే అరేబియా సముద్రంపై రుతుపవనాలు బలపడ్డాయని, తేమశాతం పెరిగిందని ఐఎండీ తెలిపింది. తొలుత మే 31నాటికి నైరుతి రుతుపవనాలు కేరళకు చేరుతాయని ఐఎండీ అంచనా వేసింది.

### మోదీజీ.. మీకు

## గుడి కట్టిస్తా..

### డోక్లా ప్రసాదం పెడతా: మమతా బెనర్జీ



**కోల్‌కతా,మే,29:**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తననుదేవుడే పంపాడంటూ ఇటీవల మోదీ చేసిన వ్యాఖ్యలను ఉద్దేశిస్తూ ఎద్దేవా చేశారు. దేవుళ్లు రాజకీయాలు చేసి అల్లర్లను ప్రేరేపించరని దీదీ విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్రంలో ఏర్పాటుచేసిన బహిరంగ ర్యాలీలో పాల్గొన్న దీదీ మోదీపై ఈ వ్యాఖ్యలు చేశారు. "దేశప్రయోజనం కోసం భగవంతుడు తనను భూలోకానికి పంపారని ప్రధాని మోదీ ఇటీవల వ్యాఖ్యానించారు. ఆయన తనను తాను మరో దేవుడిగా భావిస్తున్నారు. కానీ, దేవుళ్లు రాజకీయాలు చేయరు. అల్లర్లు సృష్టించే ప్రయత్నం చేయరు. నిజంగా..ఆయన తనను దేవుడిగా భావిస్తే నేనొక్క విన్నపం చేసుకుంటున్నా. మోదీజీ..మీకు ఒక దేవాలయాన్ని నిర్మిస్తా. ప్రసాదంగా డోక్లా (గుజరాత్‌లోప్రత్యేక వంటకం) పెడతా. నిత్యం పూజలుచేస్తా. దయచేసి మీరు ఆలయంలో కూర్చోండి. దేశాన్ని సమస్యల్లోకి నెట్టే ప్రయత్నాలు మానుకోండి" అని దీదీఎద్దేవా చేశారు. "ఇప్పటివరకు ఎంతోమంది ప్రధా నులతో కలిసి పనిచేశా. అందులోఅటల్ బిహారీ వాజ్‌పేయ్ కూడా ఉన్నారు.

### తెలంగాణలో జూన్ 1 నుంచి

## కొత్త ట్రాఫిక్ రూల్స్..!



**హైదరాబాద్,మే,29**
నెల ప్రారంభం అయ్యిందంటే చాలు కొన్ని కీలక అంశాల్లో మార్పులు చోటు చేసుకుంటాయి. మరీ ముఖ్యంగా గ్యాస్ ధరలు,ఐటీ పేయర్స్‌కు సంబంధించిన నియమాలు, బ్యాకింగ్,ఫైనాన్స్ కంపెనీలకు సంబంధించి కొత్త రూల్స్ అమల్లోకి వస్తుంటాయి. మరో మూడు
రోజుల్లో జూన్ నెల ప్రారంభం కానుంది. దాంతో అనేక అంశాల్లో మార్పులు రానున్నాయి. అలానే జూన్ 1నుంచి కొత్త ట్రాఫిక్ రూల్స్ అమల్లోకి రాబోతున్నాయి. ఇక మీదట వాహనదారులు ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా.. జేబుకు చిల్లు పడాల్సిందే.. పర్స్ ఖాళీ అవుతుందని ట్రాఫిక్ పోలీసులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

# రాయితీ విద్యుత్తు పక్కదారికి చెక్



సిరిసిల్ల: జిల్లా వస్త్ర పరిశ్రమలో పక్కదారి పడుతున్న రాయితీ విద్యుత్తు వినియోగానికి అడ్డుకట్ట పడింది. చేనేత జౌళి శాఖ కమిషనర్ అలుగు వర్షిణి దీనిపై స్పష్టతనిస్తూ సెస్ ఎండీకీ ఆదేశాలు జారీ చేశారు. మరమగ్గాల మ్యాక్స్ సంఘాల్లో సభ్యులుగా ఉంటూ యాభై శాతం విద్యుత్తు రాయి తీని పొందుతున్న వారి వివరాలను ఇప్పటికే చేనేత, జౌళీ శాఖ సేకరించింది. వీటితో జిల్లాలోని పరిశ్రమలపై సమగ్ర అధ్యయనం చేసిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నారు. ఒకే ప్రాంగణం పరిధిలోని మరమగ్గాల్లో పది హెచ్‌పీ (హార్స్ పవర్) కంటే ఎక్కువ విద్యుత్తు వాడితే అది కుటీర పరిశ్రమ (కాటేజ్ ఇండస్ట్రీస్) రాయితీ పరిధిలోకి రాదన్నారు. అందులో మ్యాక్స్ సంఘాల్లో సభ్యులుగా ఉన్నవారైనా సరే కుటీర పరిశ్రమలుగా పరిగణనలోకి తీసుకోరాదని సూచించారు. దీంతో ఏళ్ల తరబడి చేనేత, జౌళి శాఖను, ఇటు సెస్‌ను మభ్యపెడుతూ ప్రభుత్వం నుంచి యాభై శాతం విద్యుత్తు రాయితీ పొందుతున్న యజమానులకు చుక్కెదు రైంది. జిల్లాలో ప్రస్తుతం జియో ట్యాగింగ్ చేసినవి 30,352 మర మగ్గాలున్నాయి. 2021 సంవత్సరానికి ముందు 38 వేలకు పైనే ఉండేవి. ఒక్కో కారానాలో కనిష్ఠంగా పది నుంచి గరిష్ఠంగా యాభైకి పైన మరమగ్గాలుంటాయి. వీటిలో ఒకే ప్రాంగణంలో కుటీర పరిశ్రమల కేటగిరిలో 10 హెచ్‌పీ (హార్స్ పవర్) వరకు విద్యుత్తును వాడాలి. అంటే సగటున 20 మరమగ్గాలున్నవి మాత్రమే నాలుగో కేటగిరిలోకి వస్తాయి. వీటికి ఈఆర్‌సీ (ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్) నిబంధన ప్రకారం ప్రభుత్వం చేనేత, జౌళి శాఖ నుంచి యాభై శాతం రాయితీని ఇస్తుంది. కానీ జిల్లాలో పరిస్థితి భిన్నంగా ఉంది. ఒకే ప్రాంగణంలో వందల సంఖ్యలో మరమగ్గాలను ఏర్పాటు చేసుకుని వాటిలోనే కుటుంబ సభ్యుల పేర్లపై మూడు, నాలుగు విద్యుత్తు మీటర్లు ఏర్పాటు చేసుకున్నారు. అలా ఏర్పాటు చేసుకున్న వాటికి చేనేత జౌళి శాఖ నుంచి కుటీర పరిశ్రమ అనుమతితో ఏటా రాయితీ పొందుతున్నారు. 2016 నుంచి ప్రభుత్వ ఆర్డర్లు పెరగడంతో ఎస్ఎస్ఐ యూనిట్ (చిన్న తరహా పరిశ్రమ)ల విస్తరణ జరిగింది. కారణం మ్యాక్స్ సంఘాలకు ప్రభుత్వం లక్ష మీటర్లలోపే ఆర్డర్లు కేటాయించి.. అదే ఎస్ఎస్ఐ యూనిట్లకు పరిమితి లేకుండా ఎన్ని లక్షల మీటర్లయినా ఇచ్చేవారు. ఎస్ఎస్ఐ యూనిట్ అంటేనే కేటగిరి-3లోకి వస్తుంది. కేటగిరి-4లో పేర్కొంటూ విద్యుత్తు రాయితీ పొందారు. ఇది మ్యాక్స్ సంఘాల్లోని చిన్న ఆసాములను కొలుకోలేని దెబ్బతీసింది. దీని ప్రభావంతో క్రమక్రమంగా మరమగ్గాలను అమ్ముకున్నారు. సెస్ (సహకార విద్యుత్తు సరఫరా సంస్థ) వినియోగదారుల సంక్షేమ మండలి ఈ అక్రమ వ్యవహారంపై 2016 హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం వేసింది. దీనిపై పలుమార్లు విచారణ తర్వాత 2023 మార్చిలో తుది తీర్పును వెలువరించింది. ఈ ప్రతిని సెస్ కార్యాలయానికి కూడా పంపారు. అప్పుడు కేటగిరీ-3 నుంచి కేటగిరీ-4లోకి మార్చారు. దీంతో పాటు వాటి బిల్లులను తీసి వసూలు చేసేందుకు నోటీసులు కూడా జారీ చేశారు. మ్యాక్స్ సంఘాల్లో 677 మంది సభ్యులు, 135 ఎస్ఎస్ఐ యూనిట్లను గుర్తించారు. కేటగిరి-3లో అయితే యూనిట్ రూ.7.70 పడుతుంది. కేటగిరీ-4లో యూనిట్ రూ.4 ఇందులో రూ.2 రాయితీ వస్తుంది. దీంతో పరిశ్రమ వర్గాలు ఒక్కసారిగా అయోమయంలో పడ్డాయి

# హరిత ఆశయం!

కరీంనగర్:పచ్చదనం పెంపు దిశగా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.. వర్షాలు కురిసిన తరువాత మొక్కలు పెంచేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.. అందుబాటులో ఉన్న నర్సరీల్లో మొక్కల సంరక్షణ బాధ్యతలు పర్యవేక్షిస్తూనే.. కొత్తగా అవెన్యూ ప్లాంటేషన్ సహా ఇతర ఖాళీ ప్రదేశాలను గుర్తిస్తున్నారు. గ్రామీణాభివృద్ధి శాఖ పర్యవేక్షణలో 2024 సంవత్సరంలో నాటాల్సిన లక్ష్యాల్ని నిర్దేశించారు. గతేడాది ఆలస్యంగా ప్రక్రియను ప్రారంభించినప్పటికీ సమృద్ధిగా వర్షాలు కురియడంతో శతశాతం పురోగతి సాధ్యమయింది. ఈసారీ నిర్దేశిత లక్ష్యాన్ని సాధించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. 2023-24 వ్యవధిలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 4,088 చోట్ల ఉపాధిహామీ పథకంలో భాగంగా హరితహారంలో మొక్కలు నాటించారు. ఈ ప్రదేశాల్లో 37.28 లక్షల మొక్కలు నాటితే అందులో 35.73 లక్షలు బతికినట్లు అధికారుల గణాంకాలు చెబుతున్నాయి. 95.84 శాతం మొక్కలు ఎదిగాయని ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చారు. కానీ కాగితాల్లోనే మొక్కల లెక్కలు పక్కాగా ఉంటున్నాయని.. క్షేత్రస్థాయిలో ఆచరణలో అనుకున్న పురోగతి లేదనేది ఆయా ప్రాంతాలను పరిశీలిస్తే తెలుస్తోంది. పలు సమావేశాల్లోనూ ప్రజాప్రతినిధులు హరితహారంలో కాగితాల్లోని గణాంకాలకు క్షేత్రస్థాయిలో వాస్తవాలకు చాలా వ్యత్యాసముందనే ఆరోపణలు చేశారు. జూన్ మొదటి వారంలో వర్షాలు పడితే నాటేందుకు వీలుగా నాలుగు జిల్లాల పరిధిలో నర్సరీల్లో మొక్కలు సిద్ధంగా ఉన్నాయి. ఏపుగా పెరిగి నాటేందుకు వీలుగా దాదాపుగా 10 లక్షల మొక్కలు అందుబాటులో ఉన్నాయి. వివిధ స్థాయిలో ఉన్నవి జులై, ఆగస్టు మాసానికల్లా అందుతాయి. ఆగస్టు మాసంలో అట్టహాసంగా హరితహారాన్ని ప్రారంభిస్తారు. 2015లో మొదలైన ఈ కార్యక్రమం ఏటా సాగుతోంది. చాలా గ్రామాలు, పట్టణాలు హరిత ప్రగతిని చూపించి రాష్ట్ర, జాతీయ



స్థాయిలో మెప్పును పొందాయి. అయితే గడిచిన కొన్నేళ్లుగా మొక్కలు నాటే విషయంలో మొక్కుబడి తీరే కనిపిస్తోందన్న ఆరోప ణలున్నాయి. ముఖ్యంగా రోడ్ల పక్కన నాటిన మొక్కలు సంరక్షణ లేకపోవడంతో ఎండిపోతున్నాయి. దీంతో మరుసటి ఏడాది అదే చోట మొక్కలను నాటుతున్నారు. ఆయా శాఖల వారీగా విభాగాల వారీగా లక్ష్యాలను కేటాయించినప్పటికీ చాలామంది సంరక్షించే విషయాన్ని విస్మరిస్తున్నారు. ఈసారి కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహిస్తే నాలుగు జిల్లాలు హరిత లోగిళ్లగా మారడం ఖాయం. పైగా గతంతో పోలిస్తే ప్రతి ఏడాది జిల్లాల వారీగా లక్ష్యాన్ని కుదిస్తున్నారు. ఎక్కువ లక్ష్యాన్ని పెట్టి ఆదరబాదరగా తంతును ముగించే కన్నా.. తక్కువ మొత్తంగా లక్ష్యాన్ని ఇచ్చి.. నాటిని ప్రతి మొక్కను కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్రస్థాయి అధికారులు జిల్లాలకు ఆదేశాలిచ్చారు. దీనికనుగుణంగా ప్రక్రియ సజావుగా జరిగితే భవిష్యత్తు తరాలకు మేలు జరగనుంది.

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ తరలింపు ఎప్పుడు?

పెద్దపల్లి: రామగుండం వాసులకు ప్రయోజనం చేకూర్చే విధంగా 2023 మార్చి 25న గత ప్రభుత్వం రామగుండం సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని మంజూరు చేసింది. ఈ కార్యాలయం పరిధిలోకి రామగుండం, రామగుండం నగరం, పాలకుర్తి, అంతర్గాం మండలాలు వస్తాయి. కానీ కార్యాలయం మాత్రం పెద్దపల్లి సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయంలోనే కొనసాగుతుండటంతో వారికి దూర భారం తప్పడం లేదు. 2023 ఏప్రిల్ 1 నుంచి రామగుండంలో కార్యాకలపాలు ప్రారంభించాల్సి ఉండగా ఏడాది గడిచిన కొత్త కార్యాలయం పేరుకే పరిమితమైంది. అన్ని వ్యవహారాలు పెద్దపల్లి కేంద్రంగానే సాగుతుండడంతో రామగుండం వాసులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అధికారులు కార్యాలయ పరిధిని విడదీయడం మీద చూపిన శ్రద్ధ కార్యాచరణ మీద పెట్టడం లేదు. రామగుండం నగర పరిధిలోని పలు భవనాలను సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం నిర్వాహణ కోసం స్థానిక నాయకులు ప్రతిపాదనలు పంపించారు. నగరపాలిక భవనంలోని ఒక బ్లాక్, మాతంగి నర్సయ్య కాంప్లెక్స్ తదితర పదికి పైగా స్థలాలు, భవనాలను పరిశీలిం చారు. కానీ రిజిస్ట్రేషన్ల శాఖ అధికారులకు అవి నచ్చడం లేదనే ప్రచారం జరుగుతోంది. ప్రభుత్వ భవనాలతో పాటు ప్రైవేటు భవనాలు కూడా సంబందిత శాఖ అధికారులకు నచ్చకపోవడంతో ఏడాది కాలంగా రామగుండం ప్రజలు భూముల రిజిస్ట్రేషన్ పనుల




కోసం పెద్దపల్లికి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. తాజాగా పాత రామగుండంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని గుర్తించిన అధికారులు, ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ చొరవతో రిజిస్ట్రేషన్ల కార్యాలయానికి అనుగుణంగా సదరు భవనంలో మార్పులు, చేర్పులు చేశారు. రామగుండంలో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం కోసం గతంలో జరిగిన ప్రయత్నాల గురించి తెలియదు. దీనిపై ఇటీవల జిల్లా కలెక్టర్‌ను కలిసి, భవనం కోసం అభ్యర్థించాం. రామగుండంలోని పాత ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుకు అనుమతించారు. పనులు ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ చొరవతో పూర్తయ్యాయి. పార్లమెంటు ఎన్నికల ఫలితాల అనంతరం వెంటనే రామగుండం కార్యాలయాన్ని పెద్దపల్లి నుంచి తరలిస్తాం.

# పంచాయతీలకు నిధుల లేమి!

## అభివృద్ధి పనులు, మరమ్మతులకు ఆటంకం



కరీంనగర్: అభివృద్ధి పనులు, మరమ్మతులకు ఆటంకంగా మారుతోంది. సర్పంచుల పదవీకాలం ఈ ఏడాది ఫిబ్రవరి 2తో ముగిసిపోగా నాలుగు నెలలుగా ప్రత్యేక అధికారుల పాలన నడుస్తోంది. వీరి పాలనకు ముందే పంచాయతీ ఖాతాలు ఖాళీ అయ్యాయి. సర్కారు నుంచి కొన్ని నెలలుగా నిధులు జమ కాకపోవటంతో పాలన మొక్కుబడిగా సాగుతోంది. కొందరు గ్రామ కార్యదర్శులు అక్కడక్కడా జేబు నుంచి పెట్టి చిన్నచిన్న పనులను లాక్కొస్తున్నారు. రానున్న వర్షాకాలంలో గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగు పడకపోతే ప్రజలు జబ్బుల బారిన పడే అవకాశముంది. పారిశుద్ధ్య కార్మికుల జీతాలు, పైపుల లీకేజీకి మరమ్మతు, బోర్ల మరమ్మతు పనులు పంచాయతీ ట్రాక్టర్ నెలవారి బ్యాంకు వాయిదా, గ్రామంలో విద్యుద్దీపాలు, నెలనెలా విద్యుత్తు బకాయిలు.. ఇవన్నీ కచ్చితంగా చెల్లిం చాల్సిందే. ఈ బరువు బాధ్యతల గురించి ప్రత్యేక అధికారులు చేతులెత్తేసే తరహాలో ఉండటంతో గ్రామ కార్యదర్శులే ఖజాన వేసుకొని వారికి వచ్చే జీతంలో కొద్దో, గొప్పో కార్మికులకు సగం సగం జీతం సర్దుబాటు చేస్తున్నట్లు కరీంనగర్ గ్రామీణ మండలంలోని ఓ గ్రామ కార్యదర్శి ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికే ఒక్కో గ్రామ పంచాయతీ రూ.లక్ష నుంచి రూ.2 లక్షల వరకు అప్పు చేసి ఖర్చు చేసినట్లు సమాచారం. పంచాయతీల ప్రత్యేకాధికారులు ఖర్చుల విషయంలో చేతులెత్తేస్తుండటంతో భారమంతా కార్యదర్శులపైనే పడుతోంది. నాలుగు రోజులు ఉండి పోయే వాళ్లమని ప్రత్యేక అధికారులు దాట వేస్తున్నారని పలువురు కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీకి మూడు రకాల ఖాతాలు ఉంటాయి. ఒకటి ఆస్తి పన్ను జమ చేసుకునే ఖాతా... గ్రామాల్లో ఆస్తి పన్ను వసూలు అంతంత మాత్రంగా జరగటం, ఖర్చులు నాలుగింతలు ఉండటంతో ఇది ఎప్పుడు ఖాళీగానే ఉంటుంది. రెండో ఖాతా ఎస్ఎఫ్‌సీ (స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్) ఇందులో రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు జమ చేస్తారు. ఈ రెండు ఖాతాల్లో జమయ్యే మొత్తం ట్రెజరీ ద్వారా డ్రా చేయాల్సి ఉంటుంది. కానీ గత సర్కారు హయాంలో ఎస్ఎఫ్‌సీ నిధులు అరకొర మంజూరుతోనే సరిపెట్టింది. మూడో ఖాతా.. 15వ ఆర్థిక సంఘం నిధులు ఇందులో జమ అవుతాయి. కేంద్ర సర్కారు నేరుగా పంచాయతీలకు గ్రామ జనాభా ప్రాతిపదికన జమ చేస్తుంది. ప్రతి నాలుగు నెలలకోసారి వీటిని అందజేస్తోంది.

# ఆరోగ్య మందిర్‌లలో అదనపు సేవలు




ధర్మపురి :గ్రామ స్థాయిలో వైద్య సేవలను విస్తరించేందుకు ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలను పల్లె, బస్తీ దవాఖానాలుగా మార్చి ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలుగా గుర్తించింది. వివిధ రకాల వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించి ఉప కేంద్రాల్లోనే చికిత్స అందిస్తున్నారు. అవసరం మేరకు జిల్లా కేంద్రంలోని ఆస్పత్రులకు తరలిస్తున్నారు. జిల్లాలో 151 ఆరోగ్య ఉప కేంద్రాలుండగా ఇప్పటికే 102 కేంద్రాలను ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలుగా గుర్తించి అందులో ఏడు రకాల వైద్య సేవలను అందిస్తున్నారు. రానున్న రోజుల్లో అన్ని ఉప కేంద్రాలను ఆరోగ్య కేంద్రాలుగా గుర్తించనున్నారు. తాజాగా ఉన్న ఆరోగ్య సేవలతో పాటు మరిన్ని ఆరోగ్య సేవలను విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే ఈ సేవలను అందించేందుకు పలు దశల్లో శిక్షణ కార్యక్రమాలను పూర్తి చేసింది. ఇప్పటికే నిర్ణయించిన ఏడు ఆరోగ్య సేవలతో పాటు తాజాగా మరో అయిదు సేవలను పల్లె దవాఖానాలలో అందించనున్నారు. జాతీయ ఆరోగ్య సేవలు, బాల్య కౌమార ఆరోగ్య సేవలు, కుటుంబ నియంత్రణ, సంక్రమిత వ్యాధులు, చిన్న, తీవ్ర అనారోగ్య సమస్యలకు సంబంధించిన సేవలు, అసంక్రమిత వ్యాధులు ఈ ఏడు సేవలతో పాటు నేత్ర, చెవి-ముక్కు-గొంతు, నోటి ఆరోగ్య సంరక్షణ, వృద్ధులు-ఉపశమన ఆరోగ్యం సంరక్షణ, అత్యవసర వైద్య సేవలు, మానసిక ఆరోగ్య రుగ్మతల నిర్వహణ సేవలను అందించనున్నారు. కొన్ని ఆరోగ్య మందిర్‌లలో మినహా అన్ని కేంద్రాలలో ప్రభుత్వం నిర్ణయించిన సేవలు అందించేందుకుగాను ఎంబీబీఎస్ డాక్టర్ లేదా హోమియోపతి/స్టాఫ్ నర్సుతో పాటు ఇతర సిబ్బంది సేవలను అందిస్తున్నారు. నిర్ణయించిన ప్రతీ ఆరోగ్య మందిర్‌లో 14 రకాల పరీక్షలు నిర్వహిస్తున్నారు. గతంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాల్లో మూడు, నాలుగు రకాల మందులు మాత్రమే ఉండేవి. ప్రస్తుతం 90 నుంచి 100 రకాల మందులు అందుబాటులో ఉంటున్నాయని వైద్యాధికారులు చెబుతున్నారు. ఆరోగ్య మందిర్‌లో అందే సేవలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు.

# ముంపు ప్రాంతాల్లో ముందస్తు చర్యలేవీ?

జగిత్యాల : ఏటా వర్షాకాలంలో జగిత్యాల పట్టణంలోని దిగువ ప్రాంతాలు వరద ముంపునకు గురవుతున్నాయి. కాలనీల్లో పురపాలక నిబంధనలకు విరుద్ధంగా ఏర్పడుతున్న నూతన భవనాలు, సెట్‌బ్యాక్ లేకపోవడంతోపాటు రహదారులు ఇరుకుగా మారడంతో వరదనీరు మురుగు కలిసి దిగువ ప్రాంతాల్లోని కాలనీలను చుట్టేస్తున్నాయి. పురపాలక అధికారులు ముందస్తు చర్యలపై పూర్తిస్థాయిలో ప్రణాళిక చేపట్టకపోవడంతో ముంపునకు గురయ్యే కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతి వేసవిలోనూ పలువురు ప్రజాప్రతినిధులు పురపాలక అధికారులకు ఫిర్యాదు చేసినా ముంపు సమస్యలు మాత్రం పరిష్కారానికి నోచుకోవడంలేదు. ఈసారి వేసవి ముగియకముందే వర్షాలు కురుస్తున్నాయి. చిన్నవానకే పలుకాలనీల్లోని కాల్వలు పొంగిపొర్లుతున్నాయి. వర్షాకాలానికి ముందే ముంపు ప్రాంతాల్లో చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. వెంకటాద్రినగర్ కాలనీలో వానొస్తే చాలు వరద ఉప్పొంగి రోడ్లను ముంచెత్తుతోంది. రెండు వైపులా రాకపోకలు నిలిచిపోయి నిత్యావసరాలకు సైతం ఇబ్బంది పడాల్సి వస్తోంది. వర్షాల సమయంలో వచ్చే ప్రజాప్రతినిధులు చర్యలు చేపడతామని హామీ ఇచ్చి ఆ తరువాత ఇటువైపు రావడంలేదు. ఎత్తయిన వంతెన నిర్మించాలి. వర్షాకాలంలో చిన్నపాటి వానకే పట్టణంలో ముందుగా మునిగిపోయే కాలనీ సార్గమ్మవీధి. ఎగువ భాగంలో



రోడ్డు ఉండటం కింది భాగంలో కాలనీ ఉండటంతో కొత్తబస్టాండు నుంచి వచ్చే వరదనీరంతా మా వీధిని ముంచెత్తుతోంది. వర్షాకాలంలో మా వ్యాపారాలు సజావుగా సాగడంలేదు. పురపాలక అధికారులు శాశ్వత చర్యలు చేపడితే బాగుంటుంది. స్థానిక వెంకటాద్రినగర్‌లో ఏటా నూతన నిర్మాణాల సంఖ్య పెరుగుతోంది.కాలనీలు పెరిగినా మౌలిక సదుపాయాలు విస్తరించలేదు. వర్షాకాలంలో వాగుతోపాటు వరదనీరు కాలనీని ముంచెత్తుతోంది. రాకపోకలు స్తంభించిపోతున్నాయి. వరదతోపాటు వచ్చిన వ్యర్థాలతో దుర్గంధం వ్యాపిస్తోందని స్థానికులు చెబుతున్నారు.

# నిబంధనలపై అవగాహన.. ప్రచారం కల్పిస్తే ఆదరణ

కరీంనగర్ : విద్యార్థి దశ నుంచే అవగాహన కల్పిస్తే ప్రమాదాల నివారణకు అవకాశం ఉంటుంది. 2019లో తిమ్మాపూర్‌లోని రవాణా శాఖ కార్యాలయ ఆవరణలో పిల్లల ట్రాఫిక్ అవగాహన పార్కు ఏర్పాటు చేశారు. మొదట్లో విద్యార్థులను ఇక్కడకు తీసుకొచ్చినా, ఆ తర్వాత ఆదరణ కొరవడింది. మళ్లీ ప్రచారం కల్పిస్తే పిల్లలు వచ్చి నిబంధనలపై అవగాహన పెంచుకునే అవకాశముంది. ట్రాఫిక్ అవగాహన పార్కులో ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.30 చొప్పున, సర్కారు బడి పిల్లలకు ఉచితంగా ప్రవేశాలు కల్పిస్తున్నారు. పార్కులో ప్రవేశానికి ముందు విద్యార్థుల సంఖ్యను బట్టి పిల్లలను గ్రూపులుగా విభజించి ఆడిటోరియంలో ఉదయం, మధ్యాహ్నం ట్రాఫిక్‌కు సంబంధించిన తరగతులు చెబుతారు. గంట సేపు ప్రొజెక్టర్‌పై ఫొటో, వీడియోల ద్వారా తరగతులు చెబుతూ సందేహాలుంటే వెంటనే నివృత్తి చేస్తారు. ట్రాఫిక్‌పై పూర్తి అవగాహన వచ్చేలా కృషి చేస్తారు. తరగతులు విన్న విద్యార్థులకు సైకిల్, శిరస్త్రాణం అందించి ట్రాఫిక్ అవగాహనకు పార్కులోకి పంపుతారు. విన్న పాఠాల ఆధారంగా విద్యార్థులు పార్కులో సైకిళ్లపై చక్కర్లు కొడుతూ తిరుగుతారు. మధ్యమధ్యలో స్టాప్, సిగ్నల్, క్రాసింగ్, మూవ్, హారన్, డోన్ట్ హారన్, రైల్వేట్రాక్, పాఠశాల, ఆసుపత్రి జోన్, మార్కెట్ వంటి చిహ్నాలు కనిపిస్తాయి. తరగతి గదిలో నేర్చుకున్న వివరాలను నివృత్తి చేసుకుంటూ విద్యార్థులు పార్కును చుట్టిరావాల్సి ఉంటుంది. విద్యార్థుల్లో కొందరిని ట్రాఫిక్ పోలీసులుగా నియమిస్తారు. పార్కులో మిగిలిన పిల్లలు సైక్లింగ్ చేసే సమయంలో



వారు నియమాలను పాటిస్తున్నారా? లేదా? అని వీరు పరిశీలిస్తారు. నియమాలను ఉల్లంఘించిన విద్యార్థులకు జరిమానా విధింపు, ట్రాఫిక్ ఆంక్షలు చోదకులకు వివరించేలా శిక్షణ ఇప్పిస్తారు.

సైకిల్ తొక్కడం రాని విద్యార్థులు ఫుట్‌బోర్డుపై నడుచుకుంటూ ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచుకోవచ్చు. అనంతరం విద్యార్థుల అనుభవాలు, నేర్చుకున్న విషయాలను తోటి విద్యార్థులతో ఆడిటోరియంలో చర్చిస్తారు. ఇదంతా అధికారులు దగ్గరుండి పరిశీలిస్తారు. పార్కు ప్రారంభం నుంచి ఈ ఏడాది ఫిబ్రవరి వరకు 9451 మంది విద్యార్థులు పార్కును సందర్శించి ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచుకున్నారు. కరోనా తర్వాత పార్కుకు వచ్చే విద్యార్థుల సంఖ్య తగ్గింది. వచ్చే నెలలో పాఠశాలలు పునఃప్రారం భంకానున్న నేపథ్యంలో ట్రాఫిక్ అవగాహన పార్కుపై ప్రచారం చేసినట్టయితే విద్యార్థులు వచ్చే అవకాశముంది.

# అనుమతి గోరంత... తోడేస్తున్నారు వాగంతా

వేములవాడ : ప్రభుత్వ, ప్రైవేటు నిర్మాణాలకు కొన్ని నిబంధనలతో ఇ సుక తీతకు రెవెన్యూ అధికారులు అనుమతులిస్తే ఇదే అదనుగా అక్రమార్కులు ఇష్టారాజ్యంగా తరలిస్తున్నారు. మూడు ట్రిప్పులకు అనుమతి పొంది పదికి పైగా ట్రిప్పుల ఇసుకను తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి పెద్ద ఎత్తున గండి కొడుతున్నారు. కొందరు ఇసుకను డంప్ చేసి జల్లెడ పట్టి సన్నపు ఇసుకను ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తున్నారు. రెవెన్యూ అధికారుల నుంచి కొంత మేర అనుమతి పొంది ఏకంగా మూలవాగును తోడేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. కొందరు ప్రభుత్వ పనుల పేరుతో అనుమతి తీసుకొని ప్రైవేటు భవన నిర్మాణాల వద్ద డంప్ చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా పెద్ద ఎత్తున అక్రమ రవాణా జరుగుతున్నా పట్టించుకునే నాథుడు లేకపోవడంతో అక్రమార్కులు ఆడిందే ఆట పాడిందే పాట అన్న చందంగా మారింది. రెవెన్యూ అధికారులు కొన్ని షరతులు విధించి నిబంధనల ప్రకారం వారంలో మూడు రోజులు ట్రాక్టర్‌కు మూడు ట్రిప్పుల చొప్పున అనుమతి ఇస్తున్నారు. ఇందుకు వాగు వద్ద రెవెన్యూ సిబ్బందిని నియమిస్తున్నారు. వారి కళ్ల ముందే ట్రాక్టర్లు ఎలాంటి అనుమతి లేకుండానే వాగులోంచి ఇసుకను తరలిస్తుండటం పలు అనుమానాలకు తావిస్తోంది. అధికారులు వస్తున్నారని ముందస్తుగా సమాచారం అందితే అనుమతి పత్రాలు ట్రాక్టర్ల వెంట పెట్టుకుంటున్నారు. లేకుంటే ఇష్టారాజ్యంగా మూలవాగులో ఇసుకను తోడేస్తున్నారు. గతంలో రెండు సార్లు అక్రమార్కులపై రెవెన్యూ అధికారులు కొరడా ఝుళిపించినప్పటికీ వారిలో మార్పు



రాలేదు. ఇసుక అనుమతి పొందిన ట్రాక్టర్లు పట్టణంలోని రహదారులపై వాయువేగంగా పరుగులు తీస్తుంటే ఇతర వాహనదారులు, రోడ్లపై వెళ్లే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. మూడు ట్రిప్పులకు అనుమతి తీసుకున్న ట్రాక్టర్ల యజమానులు ఎక్కువ ట్రిప్పులు తరలించేందుకు ట్రాక్టర్లను అతి వేగంగా నడిపిస్తూ రహదారులపై దడ పుట్టిస్తున్నారు. ఇంత జరుగుతున్నా పోలీసు, రెవెన్యూ శాఖల అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం పట్ల ప్రజల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది.ఇసుక ట్రాక్టర్లు అతివేగంగా వెళ్లడంతో ఇద్దరు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలున్నాయి. ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి తగిన చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## సంపాదకీయం

గురువారం, మే 30, 2024

### పర్వతారోహణ క్రీడకు ఆదరణ...!

1953 న్యూజీలాండ్కు చెందిన 'సర్ ఎడ్మండ్ హిల్లరీ', నేపాల్కు చెందిన 'టెన్సింగ్ నారే షెర్పా' ద్వయం తొలిసారి అత్యంత ఎత్తైన మౌంట్ ఎవరెస్ట్ పర్వాతాన్ని అధిరోహించి పర్వతారోహణ క్రీడా ప్రపంచ చరిత్రలో రికార్డు సృష్టించారు. 2008లో ప్రఖ్యాత పర్వతారోహకులు ఎడ్మండ్ హిల్లరీ తుది శ్వాస విడిచిన వేళ ఈ చారిత్రాత్మక ఘటనకు గుర్తుగా 29 మే 2008 నుంచి నేపాల్ ప్రభుత్వం 'అంతర్జాతీయ ఎత్తైన ఎవరెస్టు పర్వతం సముద్ర మట్టానికి 8,848, 86 మీటర్ల (29,031.7 " అడుగులు) ఎత్తున ఉన్నది. మౌంట్ ఎవరెస్టు పర్వతాన్ని నేపాలీలు 'సగరమతా' అని అలాగే టిబెటన్లు 'చోమోలున్గమా' పర్వతమని పిలుస్తారు. 1830- 43 శ్రీ మధ్య తొలిసారి సర్వే చేసిన భారత సర్వేయర్ జనరల్ 'సర్ జార్జ్ ఎవరెస్ట్' ఈ పర్వతాన్ని గుర్తించారు. వారి స్మారకార్థం ఈ పర్వతానికి 'ఎవరెస్ట్' అని నామకరణం చేశారు. అంతర్జాతీయ ఎవరెస్ట్ దినం వేదికగా పర్వతారోహకులు, ఔత్సాహిక పర్యాటక సంస్థలు పర్వతారోహణ క్రీడ పట్ల అవగాహన కల్పిస్తూ సదస్సులు, కార్యశాలలు ప్రదర్శనలు, ఆసక్తికర పోటీలు నిర్వహిస్తారు. హిమాలయాల్లోని 'మహాలంగూర్ హిమల్' సబ్-రేంజ్లో అత్యంత ఎత్తైన ఎవరెస్టు పర్వతం చైనా-నేపాల్ సరిహద్దుల్లో ఉన్నది. ఎవరెస్ట్ పర్వతారోహణలో ప్రతికూల వాతావరణం, బలమైన గాలులు, అవలాంచ్ ప్రమాదాలు, అల్టిట్యూడ్ సిక్నెస్, మంచు చెరియలు విరిగి పడడం లాంటి ప్రాణాంతక ప్రమాదాలు ఉ 1 ఎవరెస్ట్ దినం' జరుపు కోవడం ఆనవాయితీగా మారింది. ప్రపంచంలోనే అత్యంత ఒటాయి. 2019 గణాంకాల ప్రకారం 306కు పైగా ఎవరెస్ట్ పర్వతారోహకులు అధిరోహించాలనే ప్రయత్నాలలో ప్రాణాలు విడవడం, అలాంటి సాహసికుల పార్థివ దేహాలు ఆ మంచు కొండల్లోనే కలవడం జరిగింది. ఆక్సీజన్ బాటిల్ వెంట ఉ న్నప్పటికీ పర్వతారోహకులు వాంతులు, అలసట, వికారం, హిమఘాతం (ఫ్రోస్బైట్), అల్పోష్ణస్థితి లాంటి పలు అనారోగ్యాల పాలు అవుతారు. పర్వతారోహణాన్ని పూర్తి చేసి గర్వంగా దిగువకు వచ్చిన వారు పలు శారీరక, మానసిక బలహీనతలతో బాధ పడడం సాధారణంగర్వంగా దిగువకు వచ్చిన వారు పలు శారీరక, మానసిక బలహీనతలతో బాధ పడడం సాధారణంగా జరుగుతుంది. నేటి వరకు 4,042 మంది పర్వతారోహకులు ఎవరెస్టు అధిరోహించగా, అందులో 635 మంది మహిళలు కూడా ఉన్నారు. పర్వతారోహణకు అనేక మాసాల శిక్షణ, తయారీ మరియు సమయాన్ని వెచ్చించాల్సి ఉంటుంది. ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించుటకు దాదాపు 65,000 డాలర్ల రుసుము, ఖరీదైన పరికరాలు అవసరం అవుతాయి. హిమాలయాల్లోని 'మహాలంగూర్ హిమల్' సబ్-రేంజ్లో అత్యంత ఎత్తైన ఎవరెస్టు పర్వతం చైనా-నేపాల్ సరిహద్దుల్లో ఉన్నది. ఎవరెస్ట్ పర్వతారోహణలో ప్రతికూల వాతావరణం, బలమైన గాలులు, అవలాంచ్ ప్రమాదాలు, అల్టిట్యూడ్ సిక్నెస్, మంచు చెరియలు విరిగి పడడం లాంటి ప్రాణాంతక ప్రమాదాలు ఉ 1 ఎవరెస్ట్ దినం' జరుపు కోవడం ఆనవాయితీగా మారింది. ప్రపంచంలోనే అత్యంత ఒటాయి. 2019 గణాంకాల ప్రకారం 306కు పైగా ఎవరెస్ట్ పర్వతారోహకులు అధిరోహించాలనే ప్రయత్నాలలో ప్రాణాలు విడవడం, అలాంటి సాహసికుల పార్థివ దేహాలు ఆ మంచు కొండల్లోనే కలవడం జరిగింది. ఆక్సీజన్ బాటిల్ వెంట ఉ న్నప్పటికీ పర్వతారోహకులు వాంతులు, అలసట, వికారం, హిమఘాతం (ఫ్రోస్బైట్), అల్పోష్ణస్థితి లాంటి పలు అనారోగ్యాల పాలు అవుతారు. పర్వతారోహణాన్ని పూర్తి చేసి గర్వంగా దిగువకు వచ్చిన వారు పలు శారీరక, మానసిక బలహీనతలతో బాధ పడడం సాధారణంగర్వంగా దిగువకు వచ్చిన వారు పలు శారీరక, మానసిక బలహీనతలతో బాధ పడడం సాధారణంగా జరుగుతుంది. ఎవరెస్ట్ పర్వతాన్ని అత్యధికంగా 21 సార్లు అధికోహించిన రికార్డును 'అపా షెర్పా' మరియు 'పుర్బా షెర్పా'లు దక్కించుకున్నారు. ప్రతి ఏటా మే, సెప్టెంబర్ మాసాలు ఎవరెస్టు ఎక్కడానికి అనువైన సీజన్లుగా గుర్తించారు. పర్వతారోహకులకు ఎవరెస్ట్ బేస్ క్యాంప్ వరకు 19 రోజులు, అక్కడి నుండి ఎవరెస్ట్ శిఖరాగ్రానికి దాదాపు 40 రోజుల సమయం పడుతుంది. ప్రతి ఏటా దాదాపు 800 మంది ఎవరెస్ట్ పర్వతాన్ని అధిరోహిస్తున్నారు. ఎన్ని అవాంతరాలు, ప్రతికూలతలు ఎదురైన పర్వతారోహకులు ఎవరెస్ట్ లాంటి అత్యంత ఎత్తైన మంచు పర్వతాన్ని అధిరోహించాలని తపన పడడం అభినందనీయం. ప్రాణాలకు తెగించి సాహసం చేసే పర్వతారోహణ సాహస వీరులకు శుభాకాంక్షలు తెలియజేద్దాం, ఆ క్రీడ పట్ల యువతను ప్రోత్సహిద్దాం. మౌంట్ ఎవరెస్టు పర్వతాన్ని నేపాలీలు 'సగరమతా' అని అలాగే టిబెటన్లు 'చోమోలున్గమా' పర్వతమని పిలుస్తారు. 1830- 43 శ్రీ మధ్య తొలిసారి సర్వే చేసిన భారత సర్వేయర్ జనరల్ 'సర్ జార్జ్ ఎవరెస్ట్' ఈ పర్వతాన్ని గుర్తించారు. వారి స్మారకార్థం ఈ పర్వతానికి 'ఎవరెస్ట్' అని నామకరణం చేశారు.

## శిక్షణార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ బెజ్జంకి:** సిద్దిపేట జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సభ్యులు బెజ్జంకి మండలంలోని బేగంపేటలో నిర్వహిస్తున్న సాఫ్ట్ బాల్ శిక్షణ శిబిరాన్ని సందర్శించి శిక్షకులకు ఏకరూప టీషర్టు లను బుధవారం పంపిణీ చేశారు. బేగంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో సాఫ్ట్ బాల్ క్రీడలో ఉచిత వేసవి శిక్షణ శిబిరం జరుగుతుంది. ఈ శిబిరాన్ని బుధవారం సాఫ్ట్ బాల్ అసోసియేషన్ వారు సందర్శించడం జరిగింది. క్రీడాకారులకు ఉచితంగా టీ షర్టులను అందజేసిన సిద్దిపేట జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు నేతి కైలాసం గుప్తకు, ఉచిత శిక్షణ శిబిరం నిర్వాహకులు వెగ్గళం సంపత్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ బేగంపేట చైర్మన్ రమ్య, సిద్దిపేట మెదక్ జిల్లాల సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శులు రేణుక, శ్యామ్ సుందర్ శర్మ, కోచ్ సుమన్, భాస్కర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్స్ దుకాణాల తనిఖీ



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ బెజ్జంకి:** మండల లోని ఫర్టిలైజర్ దుకాణాలను బెజ్జంకి మండల వ్యవసాయ అధికారి సంతోష్, ఏఎస్ఐ శంకర్ రావ్ పంతులు కలిసి ముమ్మర తనిఖీలను బుదవారం నిర్వహించారు. ఈ తనిఖీలను జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశాల మేరకు చేసినట్లు బెజ్జంకి ఏఓ విలేకరులకు తెలిపారు. అనుమతి ఉన్న కంపెనీ ధ్రువీకరణ పత్రాలను, ఇన్వాయిస్ బిల్లులను, నిల్వలను పరిశీలన చేశారు. విత్తనాలు, పురుగుమందుల నిలువలను ప్రతిరోజు తనిఖీ చేసుకొని, నిలువలను సరి చూసుకోవాలని, ఆయా దుకాణాల యాజమాన్యాలకు సూచించారు. ఈ తనిఖీలలో ఏవో, ఏఎస్ఐ లతో పాటుగా మండల ఏఈఓ సాయి శంకర్ ఉన్నారు.

## ఇంటర్నేషనల్ ర్యాంక్స్ సాధించిన గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు



ఇండియన్ స్కూల్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్,బెంగుళూరు వారు ఇటీవల నిర్వహించిన ఇంటర్నేషనల్ ఒలింపియాడ్ లో గాయత్రి విద్యానికేతన్ కి చెందిన 6 వ తరగతి విద్యార్థులు అల్లాడి నవదీప్ ఇంటర్నేషనల్ 57 వ ర్యాంక్, పెద్ది సాయి తేజ ఇంటర్నేషనల్ 76 వ ర్యాంక్, ఎం డి రెహాన్ ఇంటర్నేషనల్ 78 వ ర్యాంక్ సాధించి కాంస్య పతకాలు సాధించగా, సముద్రాల అభినవ్ ఇంటర్నేషనల్ 92 వ ర్యాంక్, చాట్ల శ్రీమాన్ ఇంటర్నేషనల్ 111 వ ర్యాంక్ మరియు 8 వ తరగతికి చెందిన ఉట్నూర్ చక్రిక ఇంటర్నేషనల్ 58 వ ర్యాంక్ సాధించగా వారికి బుధవారం పెద్దపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మెడల్స్ తో పాటు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అత్యుత్తమ ఇంటర్నేషనల్ ర్యాంకులు సాధించి మన పెద్దపల్లి జిల్లా ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో నిలిపిన విద్యార్థులు మన జిల్లాకే గర్వకారణం అని, మెడల్స్ సాధించిన విద్యార్థులను, ప్రోత్సహించిన గాయత్రి విద్యానికేతన్ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ తమ పాఠశాలలో కేవలం విద్యను బోధించడం మాత్రమే కాకుండా ఇలాంటి జాతీయ, అంతర్జాతీయ స్థాయి ఒలింపియాడ్ ఎగ్జామ్స్ లో విద్యార్థులు పాల్గొనేలా ప్రోత్సహించి, వారికి పోటీ పరీక్షల పట్ల అవగాహన కల్పించేలా కృషి చేస్తున్నామని, అందులో భాగంగానే ఇటీవల నిర్వహించిన పరీక్షల్లో మా విద్యార్థులు అత్యుత్తమ ఇంటర్నేషనల్ ర్యాంకులు సాధించడం గర్వకారణమని, ర్యాంకులు సాధించిన విద్యార్థులను, కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్ పాల్గొన్నారు.

## ముత్తారంలో రేణుక ఎల్లమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, శంకరపట్నం:** శంకరపట్నం మండలం ముత్తారం గ్రామంలో బుధవారం మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ రేణుక ఎల్లమ్మ ను జాతరలో,శ్రీ సీతారామచంద్ర స్వామి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రేణుక ఎల్లమ్మ జాతర మహోత్సవానికి హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్. గాజుల మహేష్, రవి, రాజేందర్, కృష్ణ, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, శంకరపట్నం:** శంకరపట్నం మండలం కన్నాపూర్, ధర్మారం గ్రామంలో గల శ్రీ వాలి సుగ్రీవ ఆంజనేయ స్వామి దేవస్థానంలో బుధవారం శ్రీ సీతారాముల కళ్యాణం వైభవంగా వేద పండితులు కలకుంట్ల మధుసూదనాచార్యులు, మురళీధరచార్యులు చే మంత్రచరణలతో శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి వారికి పుస్తె మట్టేలు, పట్టు వస్త్రములు కాటం రాజమణి శ్రీనివాస్ రెడ్డి దంపతులు సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్ కు వేద పండితులు ప్రత్యేక పూజలు జరిపించారు. ఎమ్మెల్యేను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ దీక్ష స్వాములు, ఎంపీటీసీలు, మాజీ సొసైటీ చైర్మన్, మాజీ సర్పంచులు, మాజీ ఉప సర్పంచ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, శంకరపట్నం:** శంకరపట్నం మండలం అంబాలపూర్ గ్రామం లో బుధవారం అమ్మ ఆదర్శ పాఠశాల పనులను అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ పరిశీలించారు. జూన్ 12 లోపు సకాలంలో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రావు, ఎంపీడీవో నల్ల శ్రీవాణి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ పంచాయతీ రాజ్ ఇంజనీర్ బి వెంకటేష్, డిఇవో జనార్దన్ రావు,ఎంపీ ఓ బసిరుద్దీన్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సుభాష్,ఏ ఈ పి ఆర్ తిరుపతి, ప్రధానోపాధ్యాయులు పద్మ, వి ఓ అధ్యక్షరాలు సముద్రాల వనిత, పంచాయితీ కార్యదర్శి కొత్త రవీందర్, సిఆర్ పి మంగ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్ల పట్టివేత




అక్రమ మట్టిని తరలిస్తున్న ట్రక్కు పట్టుకున్న సిబ్బంది

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ బెజ్జంకి:** మండల కేంద్రం బెజ్జంకిలోని శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారి ఆలయం వెనక వైపు నిర్మిస్తున్న వెంచర్ కు , టిప్పర్ల ద్వారా మట్టిని రాత్రి వేళలో సరఫరా చేస్తున్నారని, నమ్మదగిన సమాచారం మేరకు బెజ్జంకి పోలీసులు, సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు కలిసి టిప్పర్లను పట్టుకున్నట్లు బెజ్జంకి ఎస్సై కృష్ణారెడ్డి తెలిపారు. చీలాపూర్ , పల్లె గ్రామంలోని సంపంగి కిష్టయ్య భూమి నుండి, బెజ్జంకిలోని వెంచర్ కు మట్టిని , ఎలాంటి అనుమతులు లేకుండా, అక్రమంగా తరలిస్తున్న మూడు టిప్పర్లను, ఒక జెసిబిని పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై తెలిపారు.

**ఇసుక ట్రాక్టర్ పట్టివేత**

బుధవారం ఉదయం వేళలో గాగిల్లాపూర్ గ్రామంలోని మోయతుమ్మెద వాగు నుండి అక్రమంగా, ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ను, బెజంకి పోలీసులు పట్టుకున్నారు. ఈ మేరకు ఇసుక ట్రాక్టర్ ను ఇసుకతో సహా, పోలీస్ స్టేషన్కు తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు బెజ్జంకి ఎస్సై కృష్ణారెడ్డి తెలిపారు.



అర్ధరాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టుకున్న సిబ్బంది

# కాంగ్రెస్ ది జనరంజక పాలన

## - మానకొండూర్ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి




ప్రెస్ మీట్లో మాట్లాడుతున్న మానకొండూర్ నియోజక వర్గ అధికార ప్రతినిధి వెంకటి

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ ఇల్లంతకుంట:** కాంగ్రెస్ ప్రభుత్వానిది రాచరికపు పాలన కాదు జనరంజక పాలన అని కాంగ్రెస్ నియోజక వర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్ష పాతి అని,నిజాయితి గా ఉన్నందునే ప్రజలు అధికారంలో కూర్చో బెట్టారని బి ఆర్ ఎస్ నాయకులకు మండల స్థాయి నుండి,జిల్లా స్థాయి వరకు ప్రతి ఒక్కరికి అవినీతి మరకలు అంటాయని అన్నారు.నిజాం రాజ్యాన్ని కూకటి వేళ్ళతో పెకిలించిన పౌరుషాల గడ్డ ఇది అని నియంతృత్వ పోకడలకు తావు లేదని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి కి సన్నిహితులు అయిన మానకొండూర్ ఎమ్మెల్యే సత్యనారాయణ ఫోన్ ట్యాపింగ్ చేయడం శోచనీయమని,ఎమ్మెల్యే సన్నిహితుల ఫోన్లు ట్యాప్ చేయడం బి ఆర్ ఎస్ కె చెల్లిందని అన్నారు.వెంకట్ వెంట మామిడి నరేష్, బి సి సెల్ అధ్యక్షులు ఎల గందుల ప్రసాద్, పెద్దలిం గాపూర్ ఎంపీటీసీ స్వప్న కరుణాకర్ రెడ్డి,ఎస్ సి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బడుగు లింగం,ఎస్ సి సెల్ మండల అధ్యక్షులు మచ్చ రాజేశం,మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎం డి జమాల్,ఫిషరీష్ మండల శాఖ అధ్యక్షులు జెట్టి మల్లేశం,ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కాసుపాక రమేష్,గూడ నరేందర్ రెడ్డి చంద్రమౌళి, నాగరాజు, నవీన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఒలంపిక్ సంఘం ఎన్నికల బరిలో గసిరెడ్డి జనార్దన్ రెడ్డి

## - సంయుక్త కార్యదర్శి పదవికి నామినేషన్ దాఖలు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, శంకరపట్నం:** తెలంగాణ ఒలంపిక్ సంఘం నూతన కార్యవర్గానికి ఎన్నికల నోటిఫికేషన్ ఈనెల 25న విడుదలైంది. నామినేషన్ ల ప్రక్రియ బుధవారంతో ముగియగా ఉమ్మడి జిల్లా ఒలంపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర జూడో సంఘం ప్రధాన కార్యదర్శి శంకరపట్నం మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన గసిరెడ్డి జనార్దన్ రెడ్డి తెలంగాణ ఒలంపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి పదవికి నామినేషన్ వేశారు. ఈ మేరకు ఆయన బుధవారం హైదరాబాదులోని ఒలంపిక్ భవన్ లో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, మాజీ జడ్జి సి ప్రవీణ్ కుమార్ కు నామినేషన్ పత్రాలను అందించారు. గతంలో తెలంగాణ ఒలంపిక్ సంఘం కార్యవర్గ సభ్యులుగా విజయవంతంగా పనిచేసిన జనార్దన్ రెడ్డి నేడు సంయుక్త కార్యదర్శి పదవికి నామినేషన్ దాఖలు వేయడం విశేషం. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో క్రీడారంగా అభివృద్దే ధ్యేయంగా పనిచేసేందుకు తనవంతుగా కృషి చేయనున్నట్లు తెలిపారు. జూన్ 9న జరుగనున్న తెలంగాణ ఒలంపిక్ సంఘం ఎన్నికల్లో సంయుక్త కార్యదర్శిగా గెలుస్తానని ఈ సందర్భంగా ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఆయన వెంట పెద్దపెల్లి జిల్లా జూడో సంఘం ప్రధాన కార్యదర్శి సిలివేరి మహేందర్ తో పాటు పలువురు ఉన్నారు.

# విద్యా రంగా సమస్యలు వెంటనే పరిష్కరించండి

## - భాషాపండితుల, పి.ఈ.టీ ల అప్ గ్రేడెషన్ చేపట్టండి

## - పిఆర్టియు తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ హైదరాబాద్:** విద్యా రంగంలో అపరిష్కృతంగా ఉన్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి వెంకటేశం కు పి.ఆర్.టి.యు వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి ప్రాతినిధ్యం చేయడం జరిగినది. ప్రభుత్వం విద్యా వ్యవస్థను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని ఈ విద్యా సంవత్సరాన్ని ఘనంగా ప్రారభిస్తునందున ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ,ప్రభుత్వ ఆశయం నెరవేరాలంటే సత్వరమే సమస్యలు పరిష్కరించాలని కోరారు.13 జిల్లాల స్పౌస్ బదిలీల ఉత్తర్వులు ఇస్తూ 317 బాధితులకు న్యాయం చేయాలని,గత సెప్టంబరులో బదిలీ రిలీవ్ కాని వారిని వెంటనే రిలీవ్ చేయాలని,మోడల్ స్కూలు ఉపాధ్యాయుల బదిలీ లు జరిపించాలని,ఎన్నికల కోడ్ వల్ల నిలిచిపోయిన జోన్-2 పదోన్నతులు చేపట్టాలని,మార్చ్,ఏప్రిల్,మే నెలల్లో రిటైర్ అయిన వారికి పదోన్నతి కల్పించాలని,2010 కంటే ముందు నియామకం అయిన వారికి టెట్ మినహాయింపు ఇవ్వాలని కోరారు.ఉపాధ్యాయులందరికి పదోన్నతులు ఇస్తూ బదిలీ లు చేపట్టాలని ఈ విద్యా సంవత్సరం కంటే ముందే భాషా పండితుల మరియు పీ ఈ టి ల అప్ గ్రేడషన్ చేపట్టా లని వినతి పత్రం ఇచ్చారు.హర్షవర్ధన్ రెడ్డి వెంట పి ఆర్ టి యు తెలంగాణ అధ్యక్ష,కార్యదర్శులు గార్లపాటి ఉమాకర్ రెడ్డి,పర్వతి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ ధ్యానాన్ని ప్రసారం చేస్తే ఇసికి ఫిర్యాదు: మమతా హెచ్చరిక

కబరుయిన్‌పూర్(ప బెంగాల్): తమిళనాడులోని కన్యాకుమారిలో ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టనున్న ధ్యానాన్ని టివిలలో ప్రసారం చేస్తే ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బుధవారం ప్రకటించారు. అది ఎన్నికల నియమావళి ఉల్లంఘన కిందకు వస్తుందని ఆమె తెలిపారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారం ముగింపును పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోడీ కన్యాకుమారిలో స్వామి వివేకానంద స్మారకార్థం నిర్మించిన వివేకానంద రాక్ మెమోరియల్ వద్ద గురువారం సాయంత్రం నుంచి 45 గంటలపాటు ధ్యానం చేయనున్నారు. ఆయన ధ్యానం చేసుకోవచ్చని, కాని దాన్ని టివిలలో ప్రసారం చేస్తే ఇసికి ఫిర్యాదు చేస్తామని మమత తెలిపారు. ధ్యానం చేస్తుంటే ఎవరైనా కెమెరాలు తీసుకువెళతారా అని ఆమె ప్రశ్నించారు. పోలింగ్ రోజుకు, ప్రచారం ముగింపునకు మధ్య విరామ సమయంలో ప్రచారం చేసేందుకు ఇదో మార్గమని ఆమె ఆరోపించారు. ప్రతి ఎన్నికల చివరి దశ పోలింగ్‌కు ముందు 48 గంటల పాటు మోడీ ధ్యానం చేస్తున్నారని ఆమె వ్యాఖ్యానించారు. ఈసారి బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే ఏ రాజకీయ పార్టీ, ఎన్నికలు, స్వేచ్ఛ, మతం, మానవత్వం, సంస్కృతి ఏవీ మిగలవని ఆమె ఆరోపించారు. ఈ ఎన్నికల్లో పశ్చిమ బెంగాల్‌లో బిజెపి అత్యుత్తమ ఫలితాలను సాధిస్తుందన్న బిజెపి నాయకుల ప్రకటనలను ఆమె తిరస్కరించారు. వారికి బెంగాల్‌లో రసగుల్లా(సున్నా) దక్కతుందని ఆమె ఎద్దేవా చేశారు.

# నటి హేమకు బెంగళూరు పోలీసుల మరోసారి నోటీసులు



బెంగళూరు: టాలీవుడ్ నటి హేమకు మరోసారి బెంగళూరు పోలీసుల నోటీసులు జారీ చేశారు. రేవ్ పార్టీ కేసులో జూన్ 1న విచారణకు హాజరుకావాలంటూ సిసిబి పోలీసులు నోటీసులు జారీ చేశారు. బెంగుళూరు రేవ్ పార్టీలో ప్రముఖ తెలుగు నటి హేమతోపాటు పలువురు నటులు పాల్గొన్న సంగతి తెలిసిందే. నటి హేమ రక్త నమూనాల్లో డ్రగ్స్ తీసుకున్నట్టుగా తేలింది. దాదాపు 150 మంది రక్త నమూనాలను నార్కోటిక్ టీమ్ సేకరించి పరీక్షించింది ఈ రక్త నమూనాలో 59 మంది పురుషులు, 27 మంది మహిళలు.. మొత్తం 86 మందికి పాజిటివ్‌గా నిర్ధారణ అయినట్లు నార్కోటిక్ టీమ్ వెల్లడించింది. ఈ క్రమంలో నటి హేమ సోమవారం బెంగళూరు పోలీసుల ముందు హాజరు కావల్సి ఉంది. అయితే హేమ పోలీసుల ముందు హాజరు కాకుండా వారికి ఒక లేఖ రాశారు. తాను వైరల్ ఫీవర్ తో బాధపడుతున్నానని చెప్పిన నటి హేమ ఇప్పుడు తాను విచారణ కు హాజరు కాలేనని లేఖలో రాశారు. దీంతో మళ్లీ ఆమెకు పోలీసులు నోటీసులు జారీ చేశారు.


# గాజులరామారంలో కనిపించింది చిరుత కాదు అడవి పిల్లి



హైదరాబాద్: మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ ప్రాంతం గాజులరామారంలోని కైసరనగర్ డబుల్ బెడ్ రూమ్ సమీపంలో అడవి పిల్లి కనిపించింది. అడవి పిల్లిని చిరుత పులి అనుకొని ప్రజలు భయాందోళనకు గురయ్యారు. డబుల్ బెడ్ రూమ్ కు సమీపంలో అటవీ ప్రాంతం ఉండడంతో పలు అడవి జంతువుల సంరక్షణకు ఫారెస్ట్ అధికారులు కంచె వేశారు. బుధవారం ఉదయం బుల్ బెడ్ రూంల సమీపంలోకి మచ్చలు గల పిల్లి కనిపించడంతో స్థానికులు అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. చిరుత పులి పోలికతో ఉండటంతో స్థానికులు కంగుతిన్నారు. స్థానికుల సమాచారం మేరకు అటవీ శాఖ అధికారులు అక్కడికి చేరుకొని అడవి పిల్లిని పట్టుకున్నారు. అది అడవి పిల్లి అని తేల్చడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. వింతగా కనిపించిన పిల్లిని చూసేందుకు స్థానికులు ఎగబడ్డారు. అడవి పిల్లిని బోనులో బంధించి అటవీ శాఖ అధికారులు తీసుకెళ్లారు.

# భగ్గుమంటున్న ఢిల్లీ...

## తొలిసారి 52.3 డిగ్రీల నమోదు



న్యూఢిల్లీ: దేశంలో ముఖ్యంగా ఢిల్లీ ప్రాంతంలో ఇదివరకెన్నడూ లేనంతగా అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. బుధవారం మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో ముంగేష్‌పుర్‌లో 52.3 డిగ్రీల సెల్షియన్‌గా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని వాతావరణ శాఖ వెల్లడించింది. భారత వాతావరణ విభాగం (ఐఎండి) ప్రాంతీయ అధిపతి కులదీప్ శ్రీవాస్తవ అత్యధికంగా ఉష్ణోగ్రతలు పెరగడానికి కారణాలు వివరించారు. రాజస్థాన్ నుంచి వీచే వేడిగాలుల తాకిడికి ఢిల్లీ శివారు ప్రాంతాలే మొదట గురవుతుంటాయని చెప్పారు. ఢిల్లీలోని కొన్ని ప్రాంతాలు ఇప్పటికే అత్యంత వేడితో అధ్వాన్నంగా తయారయ్యాయని, తీవ్రమైన వేడిగాలులకు మొదట బలయ్యేవి ముంగేష్‌పుర్, నారెల, నజఫ్‌గడ్, ప్రాంతాలని తెలిపారు. అనుకున్నదాని కన్నా తొమ్మిది డిగ్రీలు ఎక్కువగా ఉష్ణోగ్రత ఉండగా , రెండోరోజు మరింత ఎక్కువగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని చెప్పారు. మంగళవారం నార్త్ వెస్ట్ ఢిల్లీ ప్రాంతంలో 49.9 డిగ్రీలుగా నమోదు కాదా, ఆ మరుసటి రోజే మరింతగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 2002లో 49.2 డిగ్రీల వరకు రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు కాగా, ఆ రికార్డును ఇప్పటి ఉష్ణోగ్రతలు అధిగమించాయి. బుధవారం సాయంత్రం ఢిల్లీలో కొద్దిగా వర్షం కురియడంతో తేమ స్థాయి పెరిగే అవకాశం ఉంది. 30 మిలియన్ జనాభా కలిగిన ఢిల్లీకి ఐఎండి హెల్త్ నోటీస్ జారీతో అప్రమత్తం చేసింది. అత్యధిక వేడికి జనం అస్వస్తులవుతారని, అన్ని వయస్కుల వారికి వడదెబ్బ తగిలే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఈ వేడిని భరించలేక ప్రజలు ఎయిర్‌కండిషనింగ్, ఫ్యాన్లు ఎక్కువగా ఉపయోగిస్తుండడంతో విద్యుత్ డిమాండ్ 8302 మెగావాట్లకు పెరిగింది. ఇక ఢిల్లీ పొరుగున ఉన్న రాజస్థాన్ లో ఫలోడిలో 51 డిగ్రీలు, 50.8 డిగ్రీలు , హర్యానాలో శిర్సాలో 50.3 డిగ్రీలు నమోదయ్యాయి. దక్షిణ రాజస్థాన్ జిల్లాలు బర్మెర్, జోథ్‌పూర్, ఉదయ్‌పూర్, సిరోహి, జాలోర్, ప్రాంతాల్లో 4 డిగ్రీలు తక్కువగా ఉష్ణోగ్రతలు ఉంటున్నాయి. అరేబియా సముద్రం నుంచి తేమతో కూడిన గాలులు వీస్తుండడమే దీనికి కారణం. వాయువ్యభారతం లోని వడగాలుల తగ్గుదల ప్రారంభానికి ఇది సంకేతమని చెబుతున్నారు. ఈ తగ్గుదల ప్రభావం ఉత్తర దిశగా విస్తరించి మే 30 నాటికి కొంత ఉపశమనం కలుగుతుందని అంటున్నారు. గురువారం నుంచి బంగాళాఖాతం నుంచి తేమతోకూడిన గాలులు వీచి ఉత్తర ప్రదేశ్‌లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు క్రమంగా తగ్గుతాయని అధికారులు భావిస్తున్నారు.

# బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ కుమారుడి కారు బీభత్సం.. ఇద్దరు మృతి



లక్నో: మహిళా రెజ్లర్‌లను లైంగికంగా వేధించినట్లు ఆరోపణలున్న రెజ్లింగ్ ఫెడరేషన్ మాజీ చీఫ్, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ సింగ్ కుమారుడు కాన్వాయ్‌లోని కారు ఒక బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు మరణించారు. ఒక వృద్ధురాలు తీవ్రంగా గాయపడింది. ఉత్తరప్రదేశ్‌లోని గోండాలో ఈ సంఘటన జరిగింది. బుధవారం ఉదయం బ్రిజ్ భూషణ్ కుమారుడు కరణ్ భూషణ్ సింగ్ కాన్వాయ్‌లోని ఎస్‌యూవీ ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న 17 ఏళ్ల రెహాన్, 24 ఏళ్ల షాజాద్ మరణించారు. రోడ్డు వద్ద ఉన్న 60 ఏళ్ల సీతా దేవి గాయపడింది. కాగా, ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. డ్రైవర్‌ను అరెస్టు చేసి ఎస్‌యూవీని స్వాధీనం చేసుకున్నారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు ప్రమాదం జరిగిన సమయంలో కరణ్ భూషణ్ సింగ్ ఆ కాన్వాయ్‌లో ప్రయాణించాడా లేదా అన్నది నిర్ధారణ కాలేదు.